# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

# Bullet Edition

శుక్రవారం 9 నవంబరు 2024 | www.prajaasawaramdaily.com | 2 pm


## కాంగ్రెస్ ప్రభుత్వానికే
# కేటీఆర్ యాక్టింగ్ సీఎం?



కాంగ్రెస్, బీఆర్ఎస్వే కాంప్రమైజ్ పాలిటిక్స్
రెండు పార్టీలు కలిసి బీజేపీపై కుట్ర చేస్తున్నాయి

**కేంద్రమంత్రి బండి సంజయ్**

హైదరాబాద్, ప్రజాస్వరం : కాంగ్రెస్ ప్రభుత్వానికే కేటీఆర్ యాక్టింగ్ సీఎంలా అన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కేటీఆర్ కు కళ్లు నెత్తికెక్కాయని అన్నారు. ఆయన అహంకారాన్ని కిందకు దించుతామన్నారు. కేటీఆర్కు అన్ని ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. కేటీఆర్ కంటే హరీశ్ రావుకే క్రెడిడబులిటీ ఉందన్నారు. పరువునష్టం కేసుకు గాను తాను జవాబు ఇచ్చానని ఆయన ఎందుకు స్పందించడం లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్వే కాంప్రమైజ్ పాలిటిక్స్ అన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీపై కుట్ర చేస్తున్నాయని విమర్శించారు.

---

## సీఎం రేవంత్ కు ప్రధాని మోదీ
# జన్మదిన శుభాకాంక్షలు

న్యూఢిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుక్రవారం జన్మదిన శుభాకాంక్షలను ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. "తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు. ఆయన సుదీర్ఘమైన, ఆరోగ్యవంతమైన జీవితం కోసం నేను ప్రార్థిస్తున్నాను" అంటూ ప్రధాని మోదీ ఎక్స్ లో పేర్కొన్నారు. సీఎంగా పని చేస్తున్న రెడ్డి శుక్రవారంతో 55వ ఏట అడుగు పెట్టారు.



---

## యాదాద్రిలో సీఎం రేవంత్ రెడ్డి
# ప్రత్యేక పూజలు

**యాదాద్రి** : చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. యాదగిరిగుట్టలో పర్యటిస్తున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. . తన పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మూసీ పునరుజ్జీవన సంకల్ప పాదయాత్ర చేయనున్నారు. 3 కిలో మీటర్ల మేర మూసీ యాత్ర కొనసాగనుంది.

### ఆలయ అభివృద్ధిపై సమీక్ష

యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ, ఆలయ అభివృద్ధి కార్యకలాపాలపై సీఎం రేవంత్రెడ్డి సమీక్షించనున్నారు. సమావేశంలో పాల్గొననున్న కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావు, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు.



---

## మీ ఏసీబీ అధికారులు
# ఎప్పుడైనా రావొచ్చు?

నేను హైదరాబాద్లోనే ఉన్నాను
వారితోనే కేక్ కట్ చేయిస్తా.. చాయ్ బిస్కెట్లు కూడా ఇస్తా
మాజీ మంత్రి కేటీఆర్




హైదరాబాద్, ప్రజాస్వరం : మీ ఏసీబీ అధికారులు ఎప్పుడైనా రావొచ్చు అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్కు బర్త్ డే విషెస్ తెలిపారు. నేను హైదరాబాద్లోనే ఉన్నానని చెప్పారు. మీ ఏసీబీ అధికారులు ఎప్పుడైనా రావొచ్చు అని అన్నారు. మీ బర్త్ డే కేక్ వారితో కట్ చేయిస్తానని వివరించారు. చాయ్, ఉస్మానియా బిస్కెట్లు కూడా ఇస్తానని తెలిపారు.

---

## మీ విజన్ పై ప్రజలు
# విశ్వాసం

ట్రంప్ కు కాంగ్రెస్ నేత రాహుల్ అభినందనలు
ఉపాధ్యక్షురాలిగా ప్రజలందరినీ ఏకం చేశారని కమలను కొనియాడిన పార్టీ అగ్రనేత
ఇద్దరికి లేఖ రాసిన లోక సభ ప్రతిపక్ష నేత

**న్యూఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్, కమలా హారిస్ కు కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ లేఖ రాశారు. ట్రంప్ విజయం సాధించినందుకు అభినందనలు తెలిపిన రాహుల్, భవిష్యత్తు కోసం ప్రజలు మీ విజన్పై విశ్వాసం ఉంచారని అన్నారు. కమలాహారిస్ కు సైతం రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సాహంగా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నారని, ఉపాధ్యక్షురాలిగా ప్రజలందరినీ ఏకం చేయాలనే సంకల్పంతో పనిచేశారని రాహుల్ కొనియాడారు. జో బైడెన్ పరిపాలనలో ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన అంశాల్లో భారత్, అమెరికా



RAHUL GANDHI
LEADER OF OPPOSITION
LOK SABHA

7th Nov, 2024

H.E. Mr. Donald J. Trump
President-Elect of the United States of America

Your Excellency,

I would like to congratulate you on your election as the 47th President of the United States of America. The people have placed their trust in your vision for the future.

India and the United States of America share a historic friendship rooted in our commitment to democratic values. Under your leadership, we are confident that our nations will further deepen cooperation in areas of mutual interest. I also hope that we will continue to work towards expanding avenues and opportunities for both, Indians and Americans.

I wish you the very best during your second term as President of the United States of America.

Sincerely,

Rahul Gandhi

10 JANPATH, NEW DELHI - 110001

సహకారం మెరుగైందని రాహుల్ పేర్కొన్నారు. 2024 అమెరికాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.

---

ఉప్పల్ లో ఫుడ్ సేఫ్టీ అధికారుల
# దాడులు

అపరిశుభ్ర వాతావరణంలో ఆహారం తయారీ
కాలం చెల్లిన సరుకులు గుర్తింపు
పలు హోటళ్లకు నోటీసులు

**హైదరాబాద్, ప్రజాజ్వరం :** హైదరాబాద్లో ఫుడ్సేఫ్టీ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. ఉప్పల్లో లక్కీ, సురభి, యతి హోటళ్లలో ఈరోజు తనిఖీలు నిర్వహించారు. అపరిశుభ్ర వాతావరణంలో ఆహారం తయారీ చేయడాన్ని గుర్తించారు. ఫ్రిడ్జ్లో చికెన్, మటన్ పదార్థాల నిల్వ ఉంచడాన్ని గమనించారు. కిచెన్లో బొద్దింకలు, కాలం చెల్లిన సరకులను గుర్తించారు. పలు హోటళ్లకు జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారుల నోటీసులు అంజేశారు.

# పంజాగుట్టలో కారు బీభత్సం

హోంగార్డును ఈడ్చుకెళ్లిన డ్రైవర్

**హైదరాబాద్, ప్రజాస్వరం:** పంజాగుట్టలో శుక్రవారం కారు బీభత్సం సృష్టించింది. పంజాగుట్ట నాగార్జున సర్కిల్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో కారు డ్రైవర్ ఆపకుండా దూసుకెళ్లాడు. అడ్డుకోబోయిన హోంగార్డు రమేష్ ను డ్రైవర్ సయ్యద్ నజీర్ కారుతో ఈడ్చుకెళ్లాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వాహన తనిఖీలు సమయంలో వాహనదారులందరూ కచ్చితంగా ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సూచించారు. లేకపోతే తగిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై హెచ్చరించారు.




---

## హైదరాబాదులో ఇళ్లు కూల్చి,
# నల్లగొండలో పాదయాత్రా?

పాప పరిహారయాత్ర చేసినా.. కాంగ్రెస్ పార్టీ పాపం పోదు
నల్గొండలో అక్రమ అరెస్టులను ఖండిస్తున్నా
మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్: సీఎం మూసీ పాదయాత్ర నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని మాజీ మంత్రి టీ హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉందని ఎద్దేవా చేశారు. మూసీ మురికి కూపంగా మారడానికి మీ 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన కారణం కదా? పాదయాత్ర కాదు, పాప పరిహారయాత్ర చేసినా మీ కాంగ్రెస్ పార్టీ పాపం పోదు రేవంత్ రెడ్డి..? అన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, భూపాల్ రెడ్డి సహా ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్టులు చేసినంత మాత్రాన మీ పాదయాత్రకు ప్రజల మద్దతు లభించదన్నారు.



### నిర్బంధాలు, అక్రమ అరెస్టు లెందుకు?


ప్రజల గూడు కూల్చింది ఒక దగ్గర, మీ పాదయాత్ర మరొక దగ్గర అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే.. హైదరాబాద్ నుంచి మీ పాద యాత్ర మొదలు పెట్టండని డిమాండ్ చేశారు. మీ పాద యాత్రకు ప్రజల మద్దతే ఉండి ఉంటే, ఈ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎందుకు రేవంత్ రెడ్డి? అని ప్రశ్నించారు. మీ 11 నెలల పాలనే కాదు, మీ పాదయాత్ర కూడా నిర్బంధాల మధ్య కొనసాగుతుండడం దురదృష్టకరమని విమర్శించారు. అరెస్టులు, అక్రమ నిర్బంధాలు చేసిన మా పార్టీ నాయకులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్ రావు పేర్కొన్నారు. కనీసం మీరు పుట్టిన ఈ ఒక్క రోజైనా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు లేకుండా పాలన కొనసాగించాలని కోరుకుంటూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

---

# ప్రైవేటు బస్సులో భారీ చోరీ

బంగారం తస్కరణ .. విలువ రూ.15 లక్షలు

హైదరాబాద్: ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో బంగారం చోరీ అయ్యింది. మండపేట నుంచి హైదరాబాద్ వస్తున్న బస్సులో ఈ ఘటన చోటుచేసుకుంది. మహిళ బ్యాగులో నుంచి రూ. 15 లక్షల విలువైన బంగారాన్ని దుండగులు చోరీ చేశారు. బంగారం చోరీకి గురైనట్లు మహిళ నార్కట్ పల్లి వద్ద గుర్తించింది. దీంతో డ్రైవర్ బస్సును అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లాడు. బంగారం చోరీపై పోలీసులు ప్రయాణికులను విచారించారు. అనంతరం ప్రయాణికులను అదే బస్సులో పోలీసులు హైదరాబాద్ కు పంపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాధితురాలితో కలిసి బస్సు ఆపిన ప్రాంతాలకు పోలీసులు వెళ్లారు. ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు.



---

అలీగఢ్ వర్సిటీకి మైనార్టీ హోదాపై..
# సుప్రీం వ్యాఖ్యలివే



న్యూఢిల్లీ: అలీగఢ్ ముస్లిం వర్సిటీకి మైనార్టీ హోదా విషయంలో సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. దీనిని మైనార్టీ విద్యాసంస్థగా పరిగణించలేమంటూ 1967లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును తాజాగా ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తోసిపుచ్చింది. అయితే, దీనికి మైనార్టీ హోదా ఉండాలా? వద్దా? అన్న అంశాన్ని తేల్చేందుకు ఈ పిటిషన్లను కొత్త బెంచ్కు బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ఈమేరకు 4:3 మెజార్టీతో తీర్పు వెలువరించింది. 1967లో అజీజ్ బాషా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో భాగంగా అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయాన్ని కేంద్ర వర్సిటీగా పేర్కొంటూ అప్పటి ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెలువరించింది. అందువల్ల, దాన్ని మైనార్టీ విద్యా సంస్థగా పరిగణించలేమని నాడు వెల్లడించింది. కానీ, 1981లో ఏఎంయూ సవరణ చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించడంతో ఈ విద్యా సంస్థకు మళ్లీ మైనార్టీ హోదా లభించింది.